# సమాచార మరియు
# ప్రసార సాంకేతికత

EMPTY PAGE

# సమాచార మరియు ప్రసార సాంకేతికత

## సమాచార మరియు ప్రసార పద్ధతులు (ICT) :

వ్యవసాయశాఖ యొక్క **ICT** కార్యక్రమాలు.

### A. AGRISTNET www.apagrisnet.gov.in

వ్యవసాయశాఖ అందించే సాంకేతిక సమాచారం, పథకములు సబ్సిడీలు మరియు ఇతర సేవలను గురించి రైతు సమాజానికి తెలుగు భాషలో ఈ **AGRISNET** పోర్టల్ నందు పొందుపరచబడినవి. ఇందు కొరకు వెబ్‌సైట్‌ను క్రొత్త అంశాలతో ఆధునీకరించడమైనది.

### I. పోర్టల్‌లో అందుబాటులో ఉన్న సమాచారం :

ఆంధ్రప్రదేశ్‌లో పండే 18 ముఖ్యమైన పంటల సాగు పద్ధతులు, వ్యవసాయశాఖ యొక్క సబ్సీడీలు పథకాలు మరియు ఇతర సంబంధిత సాంకేతిక, వ్యవసాయ సమాచారము ఈ పోర్టల్‌లో లభ్యమవుతుంది.

వ్యవసాయశాఖయొక్క నూతన మార్పులను గూర్చిన సమాచారము, కల్తీ, క్రిమిసంహారకాలు, వాతావరణాధారిత సలహాలు మొ॥నవి అన్నియు ఎప్పటికప్పుడు నవీకరించి ఈ పోర్టల్ ద్వారా రైతులకు అందుబాటులో ఉంచబడుచున్నది.

### II. ఇంటరాక్టివ్ అప్లికేషన్లు :

❖ **ఆన్‌లైన్‌లో భూసార పరీక్ష ఫలితాల పత్రాల నమోదు:**

**(www.agrionline.ap.go.in:8080/OLMS)**




రైతులు ప్రతి నమూనాకు ఇచ్చిన ప్రత్యేక నంబరు ఉపయోగించి ఆన్‌లైన్‌లో ప్రత్యేక హెల్త్‌కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా 6 ముఖ్యమైన పంటలను గూర్చిన సిఫారసులు ఎప్పటికప్పుడు నవీకరించి ఇదివరకున్న సమాచారముతో పాటు వెబ్‌లాండ్ పోర్టల్‌లో రైతులకు అందించబడును. రైతులనుండి సేకరించిన నమూనాల భూసార పరీక్ష అంశాలు. **GPS** సాధనాలను ఉపయోగించి సమన్వయ పరచబడును.

ఈ ఫలితాలన్నియు **GPS** సమన్వయం ద్వారా గూగుల్‌లో సాయిల్‌హెల్త్ కార్డ్ అను టాగ్ పై క్లిక్ చేయడం వల్ల గూగుల్‌మ్యాప్‌లో చూడవచ్చును. భూసార పరీక్ష ఆధారిత ఎరువుల సిఫార్సును, పరీక్షా ఫలితాలను భూసార పరీక్షా ప్రయోగశాల అధికారులు, విడుదల చేసినంతనే **SMS** ద్వారా రైతుల మొబైల్ ఫోన్లకు అందించబడును. ఈ సంవత్సరములో కూడా రైతులకు **sms** సందేశాలు పంపబడును. 2017-18 సం॥లో 7.60 లక్షలపైగా మట్టి నమూనాలు సేకరించి, వాటిని ఆన్‌లైన్‌లో పొందుపరుస్తాము. దీనివలన సుమారు 30 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరనుంది.

### ❖ విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకాల యాజమాన్య పద్ధతిపై "ఆన్‌లైన్ ఇన్‌పుట్ లైసెన్స్".

**http://www.agrionline.ap.gov.in.8080/OLMS/**

పెట్టుబడి వ్యాపారస్థులకు, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకాల తయారీదారులకు లైసెన్సులను ఆన్‌లైన్ ద్వారా అందించుటకు ఈ సాఫ్ట్‌వేర్ చేయబడినది. దీనివల్ల వ్యాపారస్థులు/ తయారీదారులు తమ ధరఖాస్తులను క్రొత్తగాగానీ, రెన్యువల్ కోసంగానీ, మార్పుకోసంగానీ ఆన్‌లైన్‌లో పంపవచ్చును. ఈ లైసెన్సులు క్రొత్తగా మంజూరు చేసిగానీ, మార్పులు చేసిగానీ ఆన్‌లైన్‌లో వారికి అందించబడును.

31 ఎరువుల సర్వీసులకు ఇదివరకే 2013 నుండి మీసేవా సర్వీసుల ద్వారా అందుబాటులో ఉంచాము. విత్తనాలు క్రిమిసంహారకాలకు సంబంధించిన మిగిలిన సర్వీసులు కూడా మీ–సేవ ద్వారా అందుబాటులో ఉంచబడును. ఈ సాఫ్ట్‌వేర్‌ను ఆన్‌లైన్‌కు అనుసంధానం చేయడంవలన డీలర్లు వ్యవసాయశాఖనుగానీ, మీ సేవా కేంద్రాలనుగానీ సందర్శించకుండానే ఈ లాభాలను పొందవచ్చును. లబ్ధిదారులు తమధరఖాస్తు యొక్క స్థితిని **SMS** ద్వారా పొంది దాన్ని ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చును.

### ❖ ఎరువుల పర్యవేక్షణ సాఫ్ట్‌వేర్ agrifms.ap.gov.in/OLMS :

ఎరువుల పర్యవేక్షణ సాఫ్ట్‌వేర్ (**FMS**) మొదట నెల్లూరు జిల్లాలో ప్రారంభించబడినది. ఈ **FMS** ద్వారా ఎరువుల చలనాన్ని, తయారీస్థానం నుండి వ్యాపారస్థులు రైతులకి అందించే వరకు వివరాలను తెల్పును.

**FMS** పద్ధతిలో జిల్లా **JDA** లు ఎరువుల కేటాయింపును నిర్ణయించిన వెంటనే దాన్ని నమోదు చేయును. **JDA** లు ఎరువులను ఉత్పత్తి దారులకు పంపిణీచేసినట్లు తెలుపగానే ఉత్పత్తిదారులు అవి ముట్టినట్టుగా వారికి తెలియజేయవలెను. తర్వాత జిల్లా **JDA** లు వాటిని పరిశీలించెదరు.

ఈ పంపిణీ, మరియు రసీదులు అన్నియు టోకు వ్యాపారస్థులు, చిల్లర వ్యాపారస్థులకు చేరేవరకు ఈ పక్రియ నడుచును. వ్యాపారస్థులు తమ వద్ద నిల్వ ఉన్న సంగతిని ప్రతిరోజూ సాయంకాలం వరకు **FMS**లో ఉంచవలెను. స్టాక్ పరిస్థితి **C&DA** కార్యాలయంలోని అధికారులు, జిల్లా **JDA** లు పరిశీలించెదరు. ఈ పద్ధతి మిగిలిన జిల్లాలలో కూడా ఈ ఆర్థిక సం॥లో అమలుచేయబడును.

### ❖ చీడపీడల నియంత్రణ మరియు పంటల పరిస్థితిని గూర్చిన నివేదిక వ్యవస్థ :

పొలాల్లో చీడపీడల బారిన పడిన పొలాల ఫోటోలను తీసి వాటిని తాము పరిశీలించిన పిదప, ముద్రికతో పాటు పై అధికారులకు తెల్పుటకు ఈ ఏర్పాటు చేయబడినది. ఈ సమాచారాన్ని బట్టి నిపుణులు చీడపీడల నివారణకు అనుసరించవలసిన పద్ధతులను, సూచనలను రైతులకు తెలియజేయుదురు. అలాగే పంటలు తడసిపోవుట, ఎండిపోవుట మొ॥లగు పరిస్థితులను కూడా నమోదు చేసి తగిన సలహాలు రైతులకు మొబైల్ ద్వారా తెల్పుదురు.

### ❖ 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం (ఆండ్రాయిడ్ అప్లికేషన్) :

'పొలం పిలుస్తోంది' కార్యక్రమం వారంలో 2 రోజులు అనగా మంగళవారం, బుధవారం వ్యవసాయశాఖ, ఇతర శాఖల అధికారులు మరియు వ్యవసాయ ఉద్యానవన, పశుసంరక్షక విశ్వవిద్యాలయంలోని శాస్త్రజ్ఞుల తోడ్పాటుతో ప్రజాప్రతినిధుల సమ్మతితో జరుపబడును. సందర్శన సమయాలు ముందుగానే సంబంధిత ప్రజాప్రతినిధులకి ఆన్‌లైన్ ద్వారా అందించబడును. గ్రామసభలు, రైతుల శాస్త్రజ్ఞుల పరస్పర చర్చా కార్యక్రమాలు క్షేత్ర సందర్శనలు చేయబడును.

ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమాలు విస్తరణ అధికారులు ఆన్‌లైన్‌లో రికార్డు చేసి సంబంధిత రైతులకు అందజేయుదురు.

### ❖ చంద్రన్న రైతుక్షేత్రాలు, చర్యలు (ఆండ్రాయిడ్ అప్లికేషన్) :

పంటల ఉత్పాదకతను పెంచుటకు ప్రాథమిక విస్తరణాధికారులకు, రైతులకు ఒక ప్రత్యేక కార్యక్రమము ఏర్పాటు చేయబడును. ఆధునిక సాంకేతిక సమాచారము క్షేత్ర ప్రదర్శనల ద్వారా అందించబడును. అది, పై అధికారులు పునఃపరిశీలించెదరు. పంటల యొక్క వివిధ దశల యందు ఈ పరిశీలనాంశములను రైతులకు తెల్పుట వలన వాటి నుండి రైతులు ఉత్పాదకతను పెంచుటకు అవకాశము ఏర్పడును. పునఃపరిశీలనా నివేదికలు, ఫలితాలు, ప్రదర్శనా అంశాలు అన్నియు ఆన్‌లైన్‌లో పెట్టబడును.

### ❖ వెబ్‌లాండ్ డేటాబేస్‌తో అనుసంధానము :

వ్యవసాయ సాఫ్ట్‌వేర్‌లను వెబ్‌లాండ్ డేటాబేస్‌తో అనుసంధానం చేయుట వలన వ్యవసాయానికి సంబంధించిన సమాచారము, పథకములు, శాఖ యొక్క సబ్సిడీలు మొ॥నవిఅ అన్నియు రైతులకు సర్వే నెంబర్ల వారీగా అందించబడును.

### ❖ వడ్డీలేని పంట ఋణాలు(రైతులకిచ్చు పంట ఋణాలపై వడ్డీని మాఫీ చేయుట)

రైతుల పంటలపై ఇచ్చు ఋణాలకు వడ్డీ మాఫీ చేయు ప్రక్రియను వ్యవసాయ శాఖ నేరుగా బ్యాంకులకు తెలియజేసి దాన్ని అమలుపరచును. ఈ వడ్డీ ద్రవ్యము వ్యవసాయశాఖ కమీషనర్ అకౌంట్ నుండి నేరుగా నోడల్ బ్రాంచుల ద్వారా బ్యాంకుకు చెల్లించబడును. ఇంతవరకు రైతులు చెల్లించిన అసలు ద్రవ్యమును పరిగణలోకి తీసుకొందురు.

### ❖ "ఈ- అగ్రిలాబ్స్" (elabs.gov.in) :

ఎరువుల, క్రిమిసంహారకాల పరీక్షా కేంద్రాలు మరియు కోడింగ్ సెంటర్లకు, బార్‌కోడింగ్ ప్రక్రియ ద్వారా నేరుగా సమాచారమును అందించే సాఫ్ట్‌వేర్ ప్రారంభించబడినది. ఈ పథకములో ప్రయోగశాలలు, పరీక్షా కేంద్రాల నమూనాల విభజన రహస్యముగా ఉంచబడును. సీడ్‌నెట్- ఆటోమేషన్ ఆఫ్ సీడ్‌లాబ్స్‌ను సమన్వయ పరిచే ప్రక్రియ ప్రారంభించబడినది. ఇది పూర్తిగా అమలుచేయబడును. రెండవదశలో ఇది ఆన్‌లైన్ లైసెన్స్ మానేజ్‌మెంట్ సిస్టంతో సమన్వయము



చేయబడును. అందువల్ల లైసెన్స్ పొందిన వారి అందరి నుండి నమూనాలను సేకరించుటకు వీలగును. స్టాక్ నివేదికలు కూడా ఎరువుల పునఃపరిశీలనా పద్ధతి ద్వారా ఆన్‌లైన్‌లో ప్రారంభించబడును. దీనివలన బ్యాచ్ నెంబరు అందుబాటులో ఉన్న స్టాక్ మొదలగు విషయాలన్ని కూడా నేరుగా తెలియును.

❖ **సాగుబడిలో ఉన్న విస్తీర్ణపు నివేదికలను ఆన్‌లైన్‌లో ఉంచుట** (182.18.149.102/AgriApp):

మండలస్థాయి/గ్రామస్థాయి అధికారుల నుండి ఆన్‌లైన్‌లో వివరాలు పొందుటకు ప్రతీవారము సాగుబడిలో ఉన్న విస్తీర్ణము, విత్తనాలు నాటిన వివరాలు అన్నీ డాటాఎంట్రీ పద్ధతిలో సేకరించబడును.




❖ **"అన్ని పథకముల మరియు పెట్టుబడి వస్తువుల సరఫరా" అమలు :**

అన్ని పథకముల పునఃపరిశీలన, పెట్టుబడి వస్తువుల పంపిణీ మొ॥నవి ఫలవంతముగా చేయుటకు ఒక ఆన్‌లైన్ పద్ధతి రూపొందించబడును. దీని వలన అధికారులు ప్రత్యేక పథకము యొక్క ప్రతీ అంశమునందలి భౌతిక మరియు ఆర్థికాభివృద్ధి వ్యవసాయాధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేస్తారు. లక్ష్యములు, ఫలితాలు కూడా ఆన్‌లైన్‌లోనే పునఃపరిశీలన చేయబడును. ఈ సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయుటకు తగిన ప్రయత్నాలు చేయబడుచున్నవి.

❖ **HRMIS :**

వ్యవసాయశాఖకు సంబంధించిన సేవలను నిర్వహించుటకు 'మానవ వనరుల నిర్వహణ' మరియు 'సమాచార వ్యవస్థ'ను (**HRMIS**) రూపొందించబడినది. దీని ద్వారా ఉద్యోగస్తుల వివరాలు, అనగాసర్వీసు రిజిష్టర్లు, పేరోల్స్, వార్షిక ఆస్థి వివరాలు, ఆదాయపన్నులు, సీనియారిటి లిస్టులు, బదిలీలు, ప్రమోషన్లు, పెన్షన్‌మాడ్యుల్స్, లీవ్ టైటిల్స్ మొ॥నవి అన్నియు కంప్యూటరైజ్ చేయబడును. ఆ విధముగా సిబ్బంది యొక్క అన్ని విషయాలు పారదర్శకముగా నిర్వహించబడును. రాష్ట్ర, జిల్లా స్థాయిలో పనిచేయు ఉద్యోగస్థుల సర్వీసు రిజిష్టర్లు ఈ పద్ధతి ద్వారా అందుబాటులోనికి వచ్చినవి.

❖ **చరవాణి ఆధారిత సాఫ్ట్‌వేర్లు :**

దీని క్రింద వెబ్ ఆధారిత అనువర్తనాలన్నీ కూడా వచ్చును. దీనిని ఉపయోగించువారు టాబ్‌లెట్లు లేదా స్మార్ట్ ఫోన్లు మొ॥లగు ఆన్‌డ్రాయిడ్ సాధనాల ద్వారా సమాచారాన్ని ప్రవేశపెట్టవచ్చును. వ్యవసాయశాఖ వారు సుమారు ఆరువేల ట్యాబులను విస్తరణ అధికారులకు ఇచ్చియున్నారు. ఇందుకు అనుగుణంగా ట్యాబ్ ఆధారిత ఆండ్రాయిడ్ అప్లికేషన్లను కూడా విడుదల చేస్తున్నారు.

## B. **'మీసేవ' సర్వీసులు** (ap.meeseva.gov.in):

వ్యవసాయశాఖ మీసేవా కేంద్రాల ద్వారా క్రింది సర్వీసులను అందించుచున్నది.

a. వ్యవసాయ క్షేత్ర యాంత్రీకరణ క్రింద సబ్సీడి పనిముట్లకై ధరఖాస్తు స్వీకరించటం (2సేవలు)

b. NAIS పథకము క్రింద ఋణసౌకర్యము లేని రైతులకు పంట బీమా ప్రీమియం చెల్లించును.

c. ఎరువులను ఉత్పత్తి చేయువారికి వ్యాపారస్థులకు ఆన్‌లైన్‌లో లైసెన్సు నిర్వహణను చేయును (33 సర్వీసులు)

d. విత్తనాలు, క్రిమిసంహారకములకు సంబంధించిన సేవలు వ్యాపారస్థులకు మీసేవ ద్వారా అందించును.




## C. 'ఈ–కార్యాలయము' eoffice.ap.gov.in

ఆంధ్రప్రదేశ్‌లో ITE&C dept of ap 'డిజిటల్ వర్క్ ప్లేస్ సొల్యూషన్' ప్రారంభించినది. దీని ద్వారా ఎక్కడి నుంచైనా, ఎప్పుడైనా సాఫ్ట్‌వేర్ చలనము సాధ్యమగును. ఇ–కార్యాలయం ముఖ్య ఉద్దేశము ప్రభుత్వ ప్రక్రియలు ఫలవంతముగా, పారదర్శకముగా చేయుట. ఈ పద్ధతి జిల్లాస్థాయి వరకు అన్ని రంగాలలో అమలుచేయబడును. ఆ విధంగా పేపర్ రహిత కార్యాలయాన్ని నడిపిస్తారు.

## D. CM డాష్ బోర్డ్ core.ap.gov.in




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో CM ఆఫీస్ రియల్‌టైమ్ ఎక్జిక్యూటివ్+డాష్ బోర్డ్ (CORE) సాఫ్ట్‌వేర్‌పై ఆధారపడిన ప్రశంసనీయమైన వెబ్‌సైట్. ఇది మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (MIS)తో అనుసంధానించబడి, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి డాష్‌బోర్డునకు, ఖరీఫ్, రబీ పంటల నివేదికలను, జన్మభూమి, పొలంపిలుస్తోంది మొ॥ నివేదికలను, రైతుల కష్టనష్టాల నివారణకై చర్యలు, ప్రకృతి వైపరీత్యాల నుండి రక్షణ, సబ్సీడి చెల్లింపులు మొ॥లగు విషయాలను గూర్చి తీసుకొన్న చర్యలు పర్యవేక్షించబడును.

CM డాష్ బోర్డులో క్రింది ప్రక్రియలు చేర్చుటకు ప్రయత్నములు కొనసాగుచున్నవి.

★ గ్రామస్థాయి వరకు అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ నివేదిక

★ మండలస్థాయి వరకు ప్రతిదినము అందుబాటులో ఉన్న విత్తనాల స్టాక్ నివేదిక.

★ వివిధ పథకముల క్రింద బడ్జెట్ యొక్క భౌతిక ఆర్థిక నివేదికలు

★ పంట బీమా పథకము క్రింద లాభపడిన రైతుల సంఖ్య

ఇతర ఆన్‌లైన్ సమాచారములన్నియు క్రమక్రమంగా CORE బోర్డుతో సమన్వయ పరచబడును.

## E. వాయిస్ మేసేజింగ్ (వాక్‌సందేశం) :

గ్రీన్ సిమ్ కార్డులను M/S IKSL వారి నుండి 2900+ రైతులకు పంపిణీ చేయబడినవి. M/S IKSL ద్వారా నెలకు 30 చొప్పున రోజూ అయిదు వాక్- సందేశాలు పంపబడుచున్నవి.

★ వ్యవసాయముపై రెండు (1జోన్ ప్రత్యేకము, 1జిల్లా ప్రత్యేకము)

★ పశుసంవర్ధనముపై ఒకటి ఉద్యానవనము/ పల్లెవాసుల ఆరోగ్యము/ వాతావరణము/ మార్కెట్ ధరలు

★ వ్యవసాయశాఖ పథకములపై ఒకటి మొ॥వాటి గురించి ఒక సామాన్య వాక్ సందేశము.

## F. కిసాన్ కాల్‌సెంటర్ 1551 (BSNL, లాండ్‌లైన్ లేదా మొబైల్ ద్వారా) / 1800-180- 1551 (dackkms.gov.in) (ఇతర లాండ్‌లైన్ లేక మొబైల్ ద్వారా)




రైతు విజ్ఞాన్ నిర్వహణ పద్ధతిలో రిజిస్టర్ చేయబడిన ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమాచారము, కిసాన్ కాల్‌సెంటర్ నుండి ప్రతీ జిల్లాకు పరిమితమై పంపబడును. వివిధ విభాగాల అధికారుల రిజిస్ట్రేషన్, జిల్లా స్థాయిలో లేక రాష్ట్రస్థాయిలో జరపబడును.

## G. భారత ప్రభుత్వ రైతుల పోర్టల్ : www.farmer.gov.in




భారత ప్రభుత్వ పోర్టల్ రైతులందరికి one stop shop లక్ష్యముతో ఏర్పరచబడినది. వివిధ పద్ధతుల ప్యాకేజీ, పంట/విత్తనాల రకాలు, సాధారణ చీడలు, యంత్రాలు, వ్యాపారస్థులు మొ॥లగు విషయాలు ఈ ప్యాకేజీ ద్వారా అందించబడి మన రాష్ట్రములో ప్రతి మండలము కొరకు ఎప్పటికప్పుడు ఆధునీకరించబడును. వేర్వేరు సాధనాల వ్యాపారస్థులు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారకాల ఉత్పత్తిదారులు ప్రస్తుత మరియు గత 5సం॥రాల భూసార పరీక్షా ఫలితాలు, ఈ పోర్టల్ నందు ఉంచబడినవి.

## H. కిసాన్ SMS (mkisan.gov.in) :

రిజిస్టరైన రైతుల చేత ఎన్నుకోబడిన పంటలపై ఆంగ్లములో లేదా తెలుగులో ప్రాంతీయ సందేశాలు రైతులకు పంపబడును. ఈ పోర్టల్ ద్వారా 15,00,000+ సందేశాలు రైతులకు పంపబడును. రైతులందరి రిజిస్ట్రేషన్ ప్రారంభించబడును. విస్తరణాధికారుల రిజిస్ట్రేషన్ ఈ పోర్టల్ నందు చేయబడును.

## I. సర్టిఫికెట్లపై డిజిటల్ సంతకాలు :

స్థాయి వరకు ప్రత్యేక అధికారులందరికి డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ కీస్ ఇవ్వబడినది. అవి ఆన్‌లైన్‌లో డిజిటల్ సంతకాలు కల డాక్యుమెంట్స్ కొరకు ఉపయోగపడును. వ్యవసాయ శాఖలోగల అన్ని సెక్షన్ల వారికి ఇ-ఆఫీస్ పద్ధతి చేయుటకు ఇవ్వబడినవి.

## J. నెట్‌వర్క్ అనుసంధానము :

➢ **APSWAN**

నేషనల్ ఈ- గవర్నెన్స్ ప్లాన్ (NEGP) క్రింద రాష్ట్ర రాజధానిని 13 జిల్లా కేంద్రాలకు, మండల కేంద్రాలకు అనుసంధాన పరుచుటకై G2G AP స్టేట్‌వైడ్ ఏరియా నెట్‌వర్క్ (APSWAN) స్థాపించబడినది. దీని ద్వారా వాయస్‌డేటా వీడియో సేవలు, వీడియో కాన్ఫరెన్స్ కొరకు ప్రభుత్వ ప్రక్రియలు తెల్పబడును

ప్రారంభమున జిల్లా మరియు సబ్ డివిజన్ కేంద్రానికి సమాంతర అనుసంధానం చేయబడుచున్నది.

➢ **నేషనల్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ (NOFN)**

వేర్వేరు శాఖల నుండి గ్రామస్థాయి వరకు వివిధ G2G సర్వీసులు అందించుటకు NOFN సాధనాలు ఉపయోగపడును.

వీడియో కాన్ఫరెన్స్ సులభతరము చేయుటకు దీని వేగము ఎక్కువగా ఉండును.(100mbps) ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం జిల్లాలో "పరవాడ" మండలం పంచాయితీ స్థాయిలో జనకేంద్ర సర్వీసుల కొరకై మొదట గుర్తింపబడినది. 2014 డిసెంబరు నుండి ప్రభుత్వ పథకాలు, ఆధునిక సాంకేతిక సమాచారాలు, KV,DRR, ANGRAU, MANAGE, మరి ఇతర సంస్థలు, శాఖల సహకారముతో ఒక్కొక్క DKC కి 25 మంది రైతుల ప్రకారం 3 నెలలు ITC పై రైతుల సాధికారికత కార్యక్రమం చేపట్టబడినది.

➢ **లేయింగ్ ఆఫ్ ఏరియల్ ఫైబర్ అన్‌డర్ ఫేస్ 1 ఆఫ్ ఎ.పి. ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టు :**

ప్రస్తుతమున్న విద్యుత్తు మరియు ఇతర పోల్స్ నెట్‌వర్క్‌తో అనుసంధాన పరచి ఇతర సాధనాల ద్వారా మండల, గ్రామస్థాయిలో ఎ.పి ప్రభుత్వము యొక్క I&I శాఖ ద్వారా ఎక్కువ మందికి అందించుటకై ఏరియల్ ఫైబర్ ఉద్దేశించబడినది.

## M. NeGP-A :

NeGP-Aభారత ప్రభుత్వము యొక్క మిషన్‌మోడ్ ప్రాజెక్టు. ఇది వ్యవసాయ విస్తరణ మరియు సాంకేతికత (NMAET) పై నేషనల్ మిషన్ యొక్క భాగమైన వ్యవసాయ విస్తరణ (NMAET) పథకానికి చెందినది. ఈ పథకాన్ని 11వ ప్రణాళిక చివరి దశలో ప్రారంభించబడి ICTని ఉపయోగించడంద్వారా భారతదేశములో త్వరితగతిన వ్యవసాయాభివృద్ధి కోసం ఏర్పర్చబడినది. SMAE భాగంగా 12వ ప్రణాళిక కూడా కొనసాగించబడుచున్నది.

ఈ పథకము క్రింద భారత ప్రభుత్వము SHQలకు, జిల్లా కేంద్రాలకు, 170 ATMA బ్లాక్‌లకు,ANGRAU లకు డెస్క్‌టాప్ కంప్యూటర్లను UPS ప్రింటర్లతో బాటు పంపిణీ చేయబడుచున్నది.

చీడల నివారణకై టచ్‌స్క్రీన్ కియోస్క్‌లు, చేతితో పనిచేయు సాధనాలు, రెండు బ్లాకులకు (ADA సబ్‌డివిజన్‌లు) ఒకటి చొప్పున అందించబడును. ఈ కార్యక్రమము క్రింద ప్రతీ 5 జిల్లాలకు ఒక శిక్షణా కేంద్రము స్థాపించబడును.

జిల్లా కలెక్టరు/మాజిస్ట్రేట్ అధ్యక్షతన జిల్లాస్థాయిలో NEGPA పథకము అమలుచేయుటకు జిల్లా NEGPA ఇంప్లిమెంటేషన్ టీమ్ రూపొందించబడును. ఈ బృందము ఈ పథకాన్ని అమలుచేయుటకు బాధ్యత వహించును.

అధిక వివరాలు **http://agricoop.nic.in/Programmesschemes.aspx** నందు ఉంచబడినవి.